RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 443 | 7 శుక్రవారం ఆగస్టు 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు..

## ఆగస్టు 15న రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ

- సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- అన్ని నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం
- డెబిట్ కార్డు సైజులో బార్‌కోడ్‌తో రానున్న కొత్త కార్డులు



తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనుంది. సంగారెడ్డి వేదికగా జరగనున్న రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పంపిణీని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం వివరాలను నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి ఇప్పటికే ఆమోదించారని ఆయన తెలిపారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుంది. జిల్లా యంత్రాంగం, పౌర సరఫరాల శాఖల సమన్వయంతో రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు) ఈ పంపిణీని పర్యవేక్షిస్తారు. లబ్ధిదారుల తుది జాబితాలను సిద్ధం చేసి, పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. నూతనంగా రూపకల్పన చేసిన ఈ రేషన్ కార్డులు లామినేషన్‌తో డెబిట్ కార్డు తరహాలో సౌకర్యవంతంగా ఉంటాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న కార్డుల్లా కాకుండా, వీటిపై కుటుంబ సభ్యుల ఫొటోలు, పేర్లకు బదులుగా ఒక విశిష్ట సంఖ్య, బార్‌కోడ్ మాత్రమే ఉంటాయి. ఈ బార్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో పొందవచ్చు. నూతనంగా అర్హత పొందిన కుటుంబాలకు సంపూర్ణ ఆహార భద్రత కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.

## రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా 'జై తెలంగాణ' అనలేదు

### : హరీశ్ రావు



సిద్దిపేటలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట ప్రాంతంతో జయశంకర్ కు ప్రత్యేక అనుబంధం ఉండేదని గుర్తుచేసుకున్న ఆయన... కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ కల సాకారమైందని వ్యాఖ్యానించారు. నాడు ఉద్యమంలో ఏనాడూ పాల్గొనని వ్యక్తి ఈరోజు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని... రేవంత్ ఒక్కసారి కూడా 'జై తెలంగాణ' అని అనలేదని విమర్శించారు. గోదావరి నదీ జలాల హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైందని హరీశ్ రావు ఆరోపించారు. కేసీఆర్ హయాంలో 380 టీఎంసీల నీటిని హక్కుగా సాధిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఒక్క ప్రాజెక్టుకూ అనుమతి తీసుకురాకపోగా సాధించుకున్న అనుమతులను కూడా రద్దు చేసేలా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (GRMB) అజెండా రూపొందుతోందని మండిపడ్డారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను పునఃసమీక్షించి రద్దు చేయాలనే అంశం అజెండాలోకి రావడం దుర్మార్గమన్నారు. ఏపీ నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుతో పాటు సమ్మక్క-సారక్క ప్రాజెక్టు 47 టీఎంసీల క్లియరెన్స్ విషయంలో రేవంత్ ప్రభుత్వం ఏపీ సర్కార్‌తో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆర్ఎంబీ అజెండాను మార్పించాలని, లేని పక్షంలో ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కేటీఆర్ ను కలిసిన ప్రకాష్ అంబేద్కర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో వంచిత్ బహుజన్ అగాడీ అధినేత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ హైదరాబాద్‌లో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కేటీఆర్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో పలు రాజకీయ, సామాజిక అంశాలపై వీరిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్‌రెడ్డిలతో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులను ప్రకాష్ అంబేద్కర్‌కు కేటీఆర్ పరిచయం చేశారు. భేటీ అనంతరం ప్రకాష్ అంబేద్కర్‌ను కేటీఆర్ శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.

## ఇంగ్లిష్ విద్య అవసరం

### : మదర్సాలపై మాధవీలత కీలక వ్యాఖ్యలు



బీజేపీ నేత మాధవీలత మదర్సాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. మదర్సాలలో జాతీయ గీతం 'జన గణ మన', జాతీయ గేయం 'వందేమాతరం' ఆలపించడాన్ని తప్పనిసరి చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడంతో పాటు, వారికి ఆంగ్ల విద్యను కూడా అందించాలని సూచించారు. హైదరాబాద్‌లో ఆమె మాట్లాడుతూ, "ఇది కేవలం మద్దతు తెలపాల్సిన విషయం కాదు. వాస్తవాలను గుర్తించాల్సిన అంశం. మదర్సాలలో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టాలి. అక్కడి పిల్లలను బాహ్య ప్రపంచానికి పరిచయం చేయాలి. వారిలో దేశభక్తిని పెంపొందించాలి. వందేమాతరంతో పాటు జాతీయ గీతాన్ని తప్పనిసరిగా ఆలపించాలి. 'భారత్ మాతాకీ జై' అని నినదించేలా విద్యార్థులను సిద్ధం చేయాలి" అని పేర్కొన్నారు. విద్యాసంస్థలలో వందేమాతరం ప్రాముఖ్యతపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో మాధవీలత చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇటీవలే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కూడా గుర్తింపు పొందిన మదర్సాలలో వందేమాతరం ఆలపించడాన్ని తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే, ప్రభుత్వ నిర్ణయాన్ని కొందరు కలకత్తా హైకోర్టులో సవాలు చేశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా మాధవీలత పోటీ చేసిన విషయం తెలిసిందే.

## హైదరాబాద్ వాసులకు చల్లని కబురు..

## శనివారం వరకు వర్షాలు



హైదరాబాద్‌వాసులకు భారత వాతావరణ శాఖ ఊరటనిచ్చే వార్త అందించింది. శనివారం వరకు హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వర్షాలతో నగరంలో ప్రస్తుతం నెలకొన్న వర్షపాతం లోటు తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు హైదరాబాద్‌లో సాధారణంగా 313.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. కానీ, కేవలం 277.3 మి.మీ. మేర మాత్రమే కురిసింది. దీనివల్ల సుమారు 12 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. రాబోయే వర్షాలతో ఈ లోటు భర్తీ కావడంతో పాటు, రాష్ట్రంలోని జలాశయాల నీటి మట్టాలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటీ గణాంకాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం దాదాపు సాధారణ స్థితిలోనే ఉంది. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 402.1 మి.మీ. కాగా, ఇప్పటివరకు 379 మి.మీ. నమోదైంది. ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 581 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇక్కడ సాధారణ వర్షపాతం 442.6 మి.మీ. మాత్రమే. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోనూ సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిశాయి. రానున్న రోజుల్లో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తన తాజా బులెటిన్‌లో పేర్కొంది. వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీయవచ్చని అధికారులు అంచనా వేశారు.

## విద్యార్థులతో రాహుల్ గాంధీ సభకు

# అనుమతి రద్దు..

## యూపీలో రాజకీయ దుమారం

- విద్యార్థులతో రాహుల్ సభకు అనుమతి నిరాకరణ
- ప్రయాగ్‌రాజ్‌లో రాజకీయ వివాదం
- వర్షాలు, భద్రత కారణమని వివరణ
- బీజేపీపై కాంగ్రెస్ ఆరోపణలు
- భయపడే అనుమతులివ్వడం లేదని వ్యాఖ్య
- నిర్ణయాన్ని తప్పుబట్టిన విపక్షాలు



ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విద్యార్థులతో నిర్వహించనున్న 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమం చుట్టూ రాజకీయ వివాదం చెలరేగింది. ఆగస్టు 8న ప్రయాగ్‌రాజ్‌లోని కేపీ గ్రౌండ్‌లో జరగాల్సిన సభకు ఇచ్చిన అనుమతిని చివరి నిమిషంలో రద్దు చేయడంతో కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కేపీ గ్రౌండ్ నిర్వహణ బాధ్యతలు చూసే కాయస్థ పాఠశాల ట్రస్ట్.. భారీ వర్షాలు, భద్రతా పరిస్థితులు, కోర్టు ఆదేశాల కారణంగానే అనుమతి వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించింది. అయితే ఇది బీజేపీ ప్రభుత్వ ఒత్తిడితో తీసుకున్న నిర్ణయమేనని కాంగ్రెస్ ఆరోపించింది. విద్యార్థులతో రాహుల్ గాంధీ మాట్లాడకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ విమర్శించారు. కోటా, డెహ్రాడూన్ తర్వాత ఇప్పుడు ప్రయాగ్‌రాజ్‌లోనూ ఇదే తరహా పరిస్థితి నెలకొందని అన్నారు. ఎలాంటి అడ్డంకులు వచ్చినా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ వ్యవహారంపై ప్రియాంక గాంధీ కూడా స్పందించారు. "ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదు" అని వ్యాఖ్యానించారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ఇక్రా హసన్ కూడా ఈ నిర్ణయాన్ని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉందని, అలాంటి కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రభుత్వ బలహీనతకు నిదర్శనమని అన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రజా యుద్ధనౌక గద్దర్

## - ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన గద్దర్ ఘనంగా వర్ధంతి వేడుకలు

## అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్

గురువారం జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో సమాజాన్ని తన ఆటపాటలతో ఉద్యమానికి ఊపిరి పోసి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి కీలక పాత్ర పోషించిన గద్దర్ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా ఆయన చిత్రపటానికి అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన పాటనే తూటాగా మలిచి పీడీత వర్గాల గొంతుకగా నిలిచి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రజా యుద్ధనౌక గద్దరన్నారు. ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిన ఉద్యమ కళాకారుడు, విప్లవ వీరుడు , కవి రచయిత గద్దర్ అని తెలిపారు. తన ఆట,పాటలతోసమాజాన్ని చైతన్య వంతులను చేసి చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన నిలిచి తరతాలకు ఉద్యమ స్ఫూర్తిని అందించినా పోరాటాల పాలికేక గద్దర్ అని చెప్పారు. సమాజంలోని తాడిత పీడిత వర్గాల ప్రజలను తన పాటలతో మాటలతో చైతన్యవంతులు చేయడమే కాకుండా రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అణగారిన బలహీన వర్గాల గలం తెలంగాణ సాంస్కృతిక విప్లవ గాయకుడన్నారు. ఆయన వర్ధంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం



మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ మండల ప్రచార కార్యదర్శి, కట్కూరి రాజు మండల నాయకులు గురుకుంట్ల కిరణ్ గుర్రపు తిరుపతి పాముకుంట్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా పోతేదార్ మహిపాల్

మెదక్,ఆగస్టు06 (హైద్రాబాద్ ఎస్టేట్):
మండల కేంద్రమైన పాపన్నపేట మున్నూరు కాపూ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
అధ్యక్షులుగాపోతేధర్ మహిపాల్,ప్రధాన కార్యదర్శిగా సుంకరి కృష్ణ,కోశాధికారిగా టప్ప రాములు, ఉపాధ్యక్షులుగా ఆకుల రంగంపేట శ్రీనివాస్, సుంకరి హరీష్,కార్యవర్గ సభ్యులుగా ఆకుల శ్రీనివాస్,పోతేదారు మల్లన్న,దోసని పెద్ద సంగన్న,పోతేదార్ దుర్గాప్రసాద్,సుంకరి కిష్టన్న,ఆకుల సుధాకర్,సుంకరి శివన్న,ఆకుల దిలీప్, మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షులుగా నాయికోటి శ్రీనివాస్ మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షులుగా నాయికోటి శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా సుంకరి సతీష్,ప్రధాన కార్యదర్శిగా ఆకుల అభిరామ్,సుంకరి అజయ్,కార్యవర్గ సభ్యులుగా సుంకరి.ఆంజనేయులు, పోతేదార్ అనిల్ కుమార్,ఏలూరిఅజయ్, టప్ప కృష్ణ,సుంకరి నితిన్,సుంకరి రమేష్, మల్లొడ్డిఅంజి,సుంకరి దుర్గ ప్రసాద్,పోతేదార్ ఆకాష్,ఎన్నికయ్యారు.ఈసందర్భంగా అధ్యక్షులు మహిపాల్, నాయికోటి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ఎటువంటి గొడవలు లేకుండా కమిటీని ఏకగ్రీవంగా మున్నూరు కాపుపెద్దలు,యువకుల సమక్షంలో నూతన కమిటీని సభ్యుల మందరం కలిసి ఎన్నుకోవడం జరిగిందని, ఎన్నికైన నూతన కమిటీ సభ్యులందరికీ మా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నట్లు, వెల్లడించారు ముత్యాల పోచమ్మ,నల్లపోచమ్మ తల్లుల



ఆశీస్సులతో మీ నాయకత్వంలో ముందుకు కొనసాగాలని కోరుతున్నట్లు వారు పేర్కొన్నారు.

# గురుకుల విద్యార్థులకు సైబర్, డ్రగ్స్ పై అవగాహన సదస్సు

( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి :ఆగస్టు 06:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలోని బైరాయిగూడ ఇంజనీరింగ్ కళాశాలలో కందుకూరు, చంద్రాయన గుట్ట , రాజేంద్రనగర్ ఎంజేపీటీబీసీరెస్ (మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ నివాస విద్యాసంస్థల సొసైటీ) నిశిత క్యాంపస్ లో విద్యార్థులకు సైబర్ క్రైమ్, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణ రెడ్డి, ఏసీపీ ఎస్. జానకి రెడ్డి, కందుకూరు ఎస్ హెచ్ ఓ .వెంకటేశ్వర్లు, ఎస్ఐ బి.పరమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా



విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్ స్పందించవద్దని అధికారులు సూచించారు. అలాగే డ్రగ్స్ కు దూరంగా ఉండి, మంచి భవిష్యత్తును



నిర్మించుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.సైబర్ నేరాలపై అప్రమత్తత.. డ్రగ్స్ కు దూరంగా ఉండటమే లక్ష్యం అంటూ పోలీసులు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నిశిత క్యాంపస్ ప్రిన్సిపల్ దీప, ఏటీపీ శివానంద్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పీజీ ఫలితాలు వెంటనే విడుదల చేయాలి

## కౌన్సెలింగ్‌ల నేపథ్యంలో కేయూ రిజిస్ట్రార్‌కు స్వేరో స్టూడెంట్స్ యూనియన్ వినతి

హనుమకొండ, ఆగష్టు 6 హైదరాబాద్ ఎస్టేట్:
ఎల్ఎల్బీ, బీఎడ్, సీపీగెట్ తదితర కోర్సుల కౌన్సెలింగ్‌లు కొనసాగుతున్న వేళ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని పీజీ ద్వితీయ సంవత్సరం మూడో, నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫలితాలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ గురువారం కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీజీ ఫలితాలు ఆలస్యం కావడంతో మార్కుల మెమోలు, ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందుబాటులో లేక విద్యార్థులు కౌన్సెలింగ్‌లలో పాల్గొనడం, తదుపరి విద్యా అవకాశాలను వినియోగించుకోవడం కష్టంగా మారిందన్నారు. ఫలితాల జాప్యం కారణంగా అనేక మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పీజీ మూడో, నాలుగో సెమిస్టర్ ఫలితాలను అత్యవసరంగా విడుదల చేసి, మార్కుల మెమోలు, ప్రొవిజనల్ సర్టిఫికెట్లను వెంటనే అందుబాటులోకి




తీసుకురావాలని రిజిస్ట్రార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ వైస్‌ప్రెసిడెంట్ చెట్టుపల్లి శివకుమార్, వంశీ, పీజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బానోతు దేవ్ సింగ్ నాయక్‌కు ఘన నివాళులు

## పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ యాకుబ్ నాయక్, ఏబీవీపీ మండల కన్వీనర్ జాటోత్ తన్వేష్ నాయక్

చెన్నారావుపేట, ఆగష్టు 06 హైదరాబాద్ ఎస్టేట్:
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బానోతు దేవ్ సింగ్ నాయక్ అనారోగ్యంతో కన్నుమూశారు. గత వారం రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన తుదిశ్వాస విడవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దేవ్ సింగ్ నాయక్ పార్థివదేహానికి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ యాకుబ్ నాయక్, ఏబీవీపీ మండల కన్వీనర్ జాటోత్ తన్వేష్ నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేవ్ సింగ్ నాయక్ ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ సామాజిక సేవలో తనదైన గుర్తింపు పొందిన నాయకుడని కొనియాడారు. ఆయన మరణం గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన జ్ఞాపకాలు చిరస్థాయిగా అందరి హృదయాల్లో నిలిచిపోతాయని నివాళులర్పించారు.

# జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిస్తాం.

## తెలంగాణ ఆత్మగౌరవానికి సిద్ధాంత స్వరం

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 92 వ, జయంతి సందర్భంగా రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యములో ఏకశిలా(జయశంకర్) పార్క్ లో జయశంకర్ సార్ విగ్రహానికి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి భోగేశ్వర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కదారి భోగేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఒక భావోద్వేగం మాత్రమే కాదు,చారిత్రక - సామాజిక - ఆర్థిక అవసరమని శాస్త్రీయ ఆధారాలతో,వాస్తవాలతో దేశానికి వివరించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ గారు.ఆయన అధికారాన్ని కోరుకోలేదు ,ఆలోచనలను పంచారు,పదవులకోసం పాటు పడలేదు,ప్రజల హక్కులకోసం జీవితాంతం నిలబడ్డాడు.తెలంగాణ భాష ,సంస్కృతి,వనరులు,ఉద్యోగాలు,నీటి హక్కుల పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడు. జయశంకర్ సార్ ఉద్యమస్ఫూర్తితో మనమందరం ముందుకు వెళ్లాలని ,వారు ఆశించినట్లు తెలంగాణ ప్రజలకు పౌర స్వేచ్ఛ, ఆర్థిక స్వాతంత్ర్యం,సమానత్వం కోసం నిరంతరం కృషి చేయాలని,వారి ఆశయాలను సాధించడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. వారు ఆశించిన తెలంగాణ కొరకు నిరంతరం ఉద్యమం కొనసాగిస్తామని ,పేద వర్గాలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే మనం వారికిచ్చే నివాళులు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తెలంగాణ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ గపార్, కార్యదర్శి ఇనుగాల ఇంద్రసేనా రెడ్డి,మెకిరి దామోదర్, బత్తిని సారయ్య,పి.విశ్వనాథం ,రాధాక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 6 రకాల వివిధ మొక్కలు అందజేసిన గంగారం సర్పంచ్ దేవేందర్ నాయక్

## - గ్రామంలో ప్రతి ఒక్కరు ఇంటి వద్ద మొక్కని నాటండి సర్పంచ్ దేవేందర్ నాయక్

( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 06:)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామపంచాయతీ లోని పల్లె ప్రకృతి వనం పండ్ల మొక్కలు పూల మొక్కలు ఆరు రకాల మొక్కలు గ్రామ ప్రజలకు అందజేసిన సర్పంచ్ దేవేందర్ నాయక్ గ్రామ ప్రజలు మొక్కలకు రక్షించుకోవాలని ప్రకృతి వనంలో మనం ఇంటి ముందల చెట్ల మొక్కలను నాటడం మంచిది వర్షాలు మంచిగా కురుస్తాయి మంచి ఆరోగ్యవంతంగా ఉంటాము గ్రామ ప్రజలకు ఇంకుడు గుంతలు మరి చెట్ల మొక్కలు పెంపాలని కోరుకుంటూ గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఉప సర్పంచ్ మహేందర్ వార్డ్ మెంబర్స్ ఏం రవి ఎం మోహన్ కే రాజు ఏం శ్రీనివాస్ గ్రామ సెక్రెటరీ మహేష్ గ్రామ మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# బకాయిల విడుదలకు ఎస్ఎఫ్ఐ మహాధర్నా

## స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్



హైదరాబాద్, ఆగష్టు 6 హైదరాబాద్ ఎస్టేట్:
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.10 వేల కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాక వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాధర్నాలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, కాకతీయ విశ్వవిద్యాలయ కార్యదర్శి జస్వంత్, అధ్యక్షుడు సాయికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు ఇస్మాయిల్, సాయితేజ, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

---

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ



ఈరోజు. తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కీర్తి శేషులు గౌరవనీయులు కొత్త పల్లి జయశంకర్ సార్ 92 వ జయంతి సందర్భంగా తెలుగు యువత వరంగల్ ఉమ్మడి జిల్లా తరపునా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొంగర ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ సందర్భంగా కొంగర ప్రభాకర్ గారు మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జయశంకర్ సార్ ఆశయాలను తుంగలో తొక్కి అవమానించిందని నిజంగా ఎవి రేవంత్ రెడ్డి గారి కి చిత్త శుద్ధి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్ట్ కు ప్రొఫెసర్ జయ శంకర్ గారి పేరు పెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
7 శుక్రవారం ఆగస్టు 2026

## ఓబీసీ మోర్చాలో బాలరాజుగౌడ్‌కు కీలక బాధ్యత

### హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం..

### ఓబీసీల సంక్షేమానికి కృషి చేస్తానన్న బాలరాజుగౌడ్



గీసుగొండ, ఆగస్టు 6 హైదరాబాద్ ఎస్టేట్: భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంగదేవిపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది బాలరాజుగౌడ్ నియమితులయ్యారు. పార్టీ సంస్థాగత బలోపేతంలో ఆయన చురుకైన సేవలను గుర్తిస్తూ ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన డా. కాళీ ప్రసాద్, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, డా. విజయ చందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బలవంతుల రాజుకు బాలరాజుగౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తూ, ఓబీసీల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సామాజికఆర్థిక అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేస్తానని ఆయన తెలిపారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో తనవంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు.

## రామకృష్ణాపూర్ పట్టణానికి తగ్గుతున్న ఆర్ టి సీ బస్సులు



హైదరాబాద్ ఎస్టేట్ ఆగస్టు 06 మంచిర్యాల జిల్లా
గోదావరిఖని పట్టణం నుండి రామకృష్ణాపూర్ పట్టణం మీదుగా బెల్లంపల్లి వెళ్లే బస్సులు నెమ్మది నెమ్మదిగా తగ్గుముఖం పట్టాయి గోదావరిఖని నుండి రోజు సాయంత్రం 6 గంటలకు బస్సు వెళితే మళ్ళీ రాత్రి 10 గంటల వరకు బస్సు లేదు. కరీంనగర్ నుంచి మందమరి మార్కెట్ వరకు మనకు సుమారు 12 బస్ స్టాప్స్ ఉన్నాయి. ఆలా వెళ్లే ప్రయాణికులకు ప్రతి ఒక్కరికి కూడా బస్సులు రాకపోకలు లేక ఇబ్బంది పాలవుతున్నారు. ఆరు గంటల్లోపు బస్టాండ్కు చేరుకోకపోతే ఇకపై బస్సు ఉండదు ప్రతి ఒక్కరు మంచిర్యాల మీదుగా తిరిగి రావాలి అలాగే బెల్లంపల్లి నుండి పొద్దుట నాలుగు తర్వాత బస్సు ఉండేది అది ఐదు గంటల వరకు గోదావరిఖని చేరుకునేది అక్కడ నుంచి భద్రాచలం రూటు సంబంధించిన బస్సు ఆరు గంటలకు అందేవి అలా కూడా చాలామందికి ఇబ్బంది అవుతుంది కావున కచ్చితంగా 7 నుంచి 8 గంటల మధ్య గోదావరిఖని నుండి బస్సు నడవాలని కోరారు. ఇది ఒక్కరి సమస్య ఆర్కే 6 కృష్ణాకాలనీ రామకృష్ణాపూర్ పట్టణా లోని ప్రయాణించే ప్రతి ఒక్కరి సమస్య. కావున గోదావరిఖని డిపో జనరల్ మేనేజర్ కవితకి రామకృష్ణాపూర్ బిజెపి పార్టీ టౌన్ జనరల్ సెక్రెటరీ తోట పద్మ వినతి పత్రం అందజేయడం జరిగింది. పద్మ మాట్లాడుతూ మంచిర్యాల డిపో బస్సులు నడపాలి. ఇంత జనాభా ఉన్న కూడా మనకు కరెక్ట్ గా బస్సు సౌకర్యాలు లేవు ఈ గవర్నమెంట్ మనల్ని ఎందుకు చిన్న చూపు చూస్తుందో అర్థం కావడం లేదు మారుమూల గ్రామాలలో కూడా ఈ రోజుల్లో మంచి బస్ సౌకర్యం ఉంది. కానీ మనకు ఉన్న సౌకర్యాన్ని కూడా తొలగించడం సరి అయినది కాదు రెండు నెలలు అయిపోయింది సరిగ్గా బస్సులు నడవక అయినా ఈ ప్రభుత్వానికి ఎటువంటి పట్టింపు లేదు. వెంటనే ప్రభుత్వం ప్రజలకు కలిగే సమస్యకి శాశ్వత పరిష్కారం ఈ ప్రభుత్వం ఇవ్వాలని వెంటనే యధావిధిగా బస్సులను టైంకి నడపాలని వారు తెలియజేశారు.

# వేతన కోతపై మున్సిపల్ కార్మికుల ఆందోళన.

### “తగ్గించిన రూ.4 వేల వేతనం వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్“





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 6:- ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాల నుంచి రూ.4 వేల కోత విధించడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల సంఘం కన్వీనర్ చింతపట్ల ఎల్లేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తీసుకొచ్చిన జీవో నంబర్ 1181 కారణంగా కార్మికుల వేతనాలు తగ్గిపోయాయని ఆరోపించారు. వెంటనే ఆ జీవోను రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న జీవో నంబర్ 60 ప్రకారం పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో మున్సిపల్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వేతనాలనే తగ్గించడం బాధాకరమని ఎల్లేష్ విమర్శించారు. దాదాపు 28 ఏళ్లుగా మున్సిపల్ సేవల్లో పనిచేస్తున్న కార్మికులకు గత ప్రభుత్వాల హయాంలో క్రమంగా వేతనాలు పెరిగాయని, ప్రస్తుతం మాత్రం ఉన్న జీతాలనే తగ్గించడం కార్మికులకు తీవ్ర అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షుడు పెద్దగారి లక్ష్మయ్య, కార్యదర్శి బండారి యాదయ్య, ఎదుల్ల రవి, ఎట్టి రవీందర్, సీహెచ్ వెంకటేష్, చెరుకూరి కృష్ణ, ఎలుక యాదగిరి, మేడిపల్లి దయానంద్, చింతపట్ల వినోద్ కుమార్, బాబురావు, సాయి కృష్ణారెడ్డి, మాచర్ల రాములు, మేడిపల్లి జయమ్మ, కొండ్రు మైసమ్మ, అండాలు భాగ్యమ్మతో పాటు పలువురు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# కాకతీయుల వారసత్వాన్ని కాపాడాలి

## కేకే ఛాత్రత్

### మొగిలిచర్ల ఏకవీర దేవి ఆలయాన్ని సందర్శించిన ఒడిశా మాజీ ఐఏఎస్ అధికారి





గ్రేటర్ వరంగల్, ఆగస్టు 6 హైదరాబాద్ ఎస్టేట్: కాకతీయుల శిల్పకళా వైభవానికి ప్రతీకగా నిలిచిన మొగిలిచర్ల శ్రీశ్రీశ్రీ ఏకవీర దేవి (ఎల్లమ్మ) ఆలయాన్ని ఒడిశా రాష్ట్రానికి చెందిన 1967 బ్యాచ్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేకే ఛాత్రత్ గురువారం సందర్శించారు. ఆలయంలోని చారిత్రక శిల్ప సంపదను, పురాతన నిర్మాణ వైశిష్ట్యాన్ని ఆసక్తిగా పరిశీలించిన ఆయన, ఆలయ విశేషాలను తెలుసుకుంటూ శిల్పాలను తన కెమెరాలో చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఛాత్రత్ మాట్లాడుతూ, కాకతీయుల వారసత్వ సంపద ప్రపంచానికి గర్వకారణమని అన్నారు. వేల ఏళ్ల చరిత్రను కలిగి ఉన్న ఇలాంటి అపురూపమైన ఆలయాల పరిరక్షణ, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గ్రామస్థులు ఐక్యంగా ఆలయ పునరుద్ధరణకు కృషి చేస్తే వారసత్వ సంపదను భావితరాలకు అందించవచ్చని సూచించారు. ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షుడు ఆడెపు రమేష్ మాట్లాడుతూ, ఆలయ పరిరక్షణ కోసం దాదాపు రెండు దశాబ్దాలుగా నిరంతర కృషి చేస్తున్నామని తెలిపారు. ఆ కృషి ఫలితంగానే 2010లో ఆలయానికి పురావస్తు పరిరక్షిత గుర్తింపు లభించిందని, 2012లో పురావస్తు, పర్యాటక శాఖల ఆధ్వర్యంలో కాకతీయ ఉత్సవాలు నిర్వహించినట్లు వివరించారు. ఆలయ సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వానికి పలుమార్లు వినతులు సమర్పించామని, గత రెండేళ్లలో వరంగల్ జిల్లా కలెక్టర్ పలుమార్లు ఆలయాన్ని సందర్శించి సర్వే నిర్వహించి హద్దురాళ్లు ఏర్పాటు చేయించినట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, పురావస్తు, పర్యాటక శాఖలు, జిల్లా అధికారుల సహకారంతో ఆలయ అభివృద్ధి దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొంటూ, ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిల్లా రమేష్, కుమారస్వామి, చంద్రమౌళి స్వామి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఇంధన భద్రతకు పటిష్ట చర్యలు అవసరం

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

### పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో ధరల నియంత్రణ, వినియోగదారుల సేవలపై కీలక చర్చ



న్యూఢిల్లీ, ఆగస్టు 06 హైదరాబాద్ ఎస్టేట్: దేశ ఇంధన భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు పెట్రోలియం ఉత్పత్తుల సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సూచించారు. పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఢిల్లీలోని పార్లమెంట్ అనెక్స్ భవనంలో జరిగిన ఈ సమావేశానికి స్థాయీ సంఘం చైర్మన్ సునీల్ దత్తాత్రేయ తర్కరే అధ్యక్షత వహించారు. సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో పాటు స్థాయీ సంఘం సభ్యులు, వివిధ చమురు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో దేశంలో ప్రస్తుతం ఉన్న ముడిచమురు, సహజవాయువు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ నిల్వల పరిస్థితి, భవిష్యత్ అవసరాలు, అంతర్జాతీయ పరిణామాల ప్రభావంపై సమగ్రంగా సమీక్షించారు. ముఖ్యంగా పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఇంధన సరఫరా వ్యవస్థపై పడే ప్రభావం, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చించారు. అలాగే ఇంధన ధరల్లో హెచ్చుతగ్గుల నియంత్రణ, ధరల స్థిరీకరణకు తీసుకోవాల్సిన చర్యలు, పెట్రోలియం ఉత్పత్తుల్లో కల్తీల నివారణ, ప్రమాదాల నియంత్రణ, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన, సురక్షితమైన సేవలు అందించేందుకు చమురు సంస్థలు మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సేవల నాణ్యతను పర్యవేక్షించాలని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇంధన రంగంలో పారదర్శకత పెంపొందించడం, సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, వినియోగదారుల ప్రయోజనాలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ పలు సూచనలు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన పెట్రోలియం, సహజవాయువు రంగ అభివృద్ధి, ఇంధన భద్రతపై పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో కీలక అంశాలపై చర్చలు జరిగాయి.

## ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు






హైదరాబాద్ ఎస్టేట్ ఆగస్టు 06
మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం నాడు తెలంగాణ సిద్ధాంతకర్త, కీర్తిశేషులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ విచ్చేసి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి, మార్గదర్శకత్వం ఎంతో గొప్పవి. ఆయన తన జీవితాంతం తెలంగాణ ఆత్మగౌరవం, హక్కుల కోసం శ్రమించారు. తెలంగాణ భావజాలాన్ని ప్రతి ఒక్కరిలో రగిలించి, ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన గొప్ప మహనీయుడు జయశంకర్ సార్. ఈరోజు ఆయన జయంతి వేడుకలను మన మందమర్రి ఏరియాలో నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా మరియు గర్వకారణంగా ఉంది అని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను, ఇక్కడి వనరుల దోపిడీని గాంభీర్యంతో, శాస్త్రీయ దృక్పథంతో ప్రజలకు వివరించడంలో జయశంకర్ వహించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం ప్రారంభించి, చివరి శ్వాస వరకు తెలంగాణ ధ్యేయంగా బతికిన ఆయన జీవితం అందరికీ మార్గదర్శకమని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ సిహెచ్. అశోక్, మందమర్రి ఏరియా ఉన్నత అధికారులు, సీనియర్ పిఓ సత్యనారాయణ, వివిధ విభాగాల అధిపతులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయశంకర్ సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు.

## ఆపదలో ఆపన్నహస్తం అత్యవసర సేవలకు ఇక ఒక్కటే నంబర్ 112




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 6:- అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు 112 అత్యవసర సేవల నంబర్‌ను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఫ్యూచర్ సిటీ పోలీసులు సూచించారు. పోలీసు, అంబులెన్స్, అగ్నిమాపక శాఖల సేవలు అవసరమైనప్పుడు వేర్వేరు నంబర్ల కోసం వెతకాల్సిన అవసరం లేకుండా, కేవలం 112కు కాల్ చేస్తే సంబంధిత శాఖలు వెంటనే స్పందించేలా ఈ సమగ్ర అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, వైద్య అత్యవసర పరిస్థితులు, నేర సంఘటనలు లేదా ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడిన సందర్భాల్లో ఆలస్యం చేయకుండా వెంటనే 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అయితే, వినోదం కోసం లేదా తప్పుడు సమాచారంతో కాల్స్ చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా ఈ సేవలను వినియోగించి, అవసరమైన వారికి సకాలంలో సహాయం అందేలా సహకరించాలని కోరారు. సమయానికి చేసిన ఒక సరైన కాల్ అమూల్యమైన ప్రాణాలను కాపాడగలదని పోలీసులు పేర్కొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
7 శుక్రవారం ఆగస్టు 2026

# ఎల్ పీజీ వంటగ్యాస్, భద్రత అవగాహన కార్యక్రమం

హైదరాబాద్ ఎస్టేట్ ఆగష్టు 06
వినియోగదారుల్లో భద్రతా అవగాహన పెంపొందించేందుకు ఇండియన్ ఆయిల్ ఇండేన్ డిస్ట్రిబ్యూటర్ సింగరేణి సూపర్ బజార్, రామకృష్ణాపూర్ మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక వంటగ్యాస్ భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సింగరేణి సూపర్ బజార్ డివిజనల్ మేనేజర్ పాలకుర్తి రాజు మాట్లాడుతూ, వంటగ్యాస్ వినియోగంలో అప్రమత్తత, సరైన నిర్వహణ, భద్రతా ప్రమాణాల పాటింపు ద్వారా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. అంతేకాక, ప్రతి వినియోగదారుడు సురక్ష (Suraksha) LPG రబ్బర్ ట్యూబ్‌ను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా మార్చుకోవాలని, గ్యాస్ సిలిండర్‌ను ఎల్లప్పుడూ నిలువుగా ఉంచాలని, వంట పూర్తయిన వెంటనే రెగ్యులేటర్‌ను ఆఫ్ చేయాలని సూచించారు. ప్రతి గ్యాస్ వినియోగదారుడు ఇండియన్ ఆయిల్ Indane LPG సూచించిన అన్ని భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించి, తమ కుటుంబం సురక్షితము గా గ్యాస్ వినియోఉంచుకోవాలి అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్యాస్ వినియోగదారులు, గృహిణులు భద్రతపై అందించిన సూచనలను స్వాగతిస్తూ, ఇటువంటి అవగాహన కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ పాలకుర్తి రాజు, ఇండేన్ గ్యాస్ సేల్స్‌మన్ కె.డి.వి. ప్రసాద్, సిస్టమ్




ఆపరేటర్ రాజు, డెలివరీ సిబ్బంది, గ్యాస్ వినియోగదారులు, గృహిణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి జయశంకర్ సర్

## తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జయశంకర్ సర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జయంతి వేడుకలు

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ
తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ దిక్సూచి ఆచార్య జయశంకర్ సర్ జయంతి వేడుకను భారత రాష్ట్ర సమితి పార్టీ బాలసముద్రం నందు విద్యార్థి ఉద్యమ నాయకుడు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో గురువారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ హాజరై జయశంకర్ సర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ సర్ దిక్సూచిగా నిలిచారని అన్నారు. ఉద్యమానికి దిశానిర్దేశం చేశారని గుర్తు చేశారు. ఉద్యమ నాయకులు కేసీఆర్ గారి వెంట నడిచి మార్గ నిర్దేశం చేశారని తెలిపారు. తెలంగాణ కోసం జీవితాన్ని దారపోసిన మహనీయుడు జయశంకర్ సర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కేసీఆర్ సర్ జయశంకర్ సర్ జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహించారని, యూనివర్సిటీకి జయశంకర్ సర్ పేరు పెట్టారని గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ ఉన్నన్నాళ్లు జయశంకర్ సర్ చిరస్మరణీయమని న్నారు. స్వరాష్ట్ర ఉద్యమ పోరాట యోధుడు పెద్ది



మాజీ శాసనసభ్యులు, స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రథమ జయంతి కార్యక్రమాన్ని గురువారం రోజున భారత రాష్ట్ర సమితి పార్టీ బాలసముద్రం నందు విద్యార్థి ఉద్యమ నాయకుడు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో గురువారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ నాయకులు తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, ఉడతల సారంగపాణి పులి రజినీకాంత్ హాజరయ్యారు. మొదట పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ పోరాట యోధుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని అన్నారు. ఓరుగల్లు కేంద్రంగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన నాయకుడని గుర్తు చేశారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి, సబ్బండ వర్గాలను ఏకం చేసి ఉద్యమించిన పోరాట నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని తెలిపారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, సంకు నర్సింగ రావు, చెన్నం మధు, మేకల బాబు రావు, నాయకులు పోలపెల్లి రామ్మూర్తి, సల్వాజి రవీందర్ రావు, ఎస్కే మహమూద్, గంద్రకోట రాకేస్ యాదవ్, గొర్రె విజయ్, విజయ్ రెడ్డి, సదాంత్, సురాసి మహేష్, సౌరం రఘు, తాళ్లపెల్లి రమేష్, చందు, పుల్లయ్య, ప్రసాద్, పబ్బోజు శ్రీకాంత చారి, బరిగెల వినయ్, మూటిక రాజు యాదవ్, తక్కళ్లపల్లి వినీల్ రావు, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

## అఖిల పక్ష ఓబీసీ సదస్సులో నేతల డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 06: ప్రస్తుత పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఓబీసీల సమస్యలపై చర్చించి పరిష్కరించే విధంగా చూడాలని ఓబీసీ అఖిల పక్ష జాతీయ సదస్సులో నేతలు డిమాండ్ చేశారు. జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి అధ్యక్షతన గురువారం కాచిగూడలో ఓబీసీల అఖిల పక్ష జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. ప్రస్తుత పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఓబీసీల హక్కులు, రాజ్యాంగ బద్ధ రిజర్వేషన్లు, సామాజిక న్యాయం వంటి అంశాలపై సమగ్ర చర్చ జరపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గత 50 సంవత్సరాలుగా బీసీలు న్యాయమైన డిమాండ్ల కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం లభించడం లేదని విమర్శించారు. జనగణనలో



ప్రత్యేక ఓబీసీ వివరాలకు స్థానం కల్పించాలని కోరారు. 'రిజర్వేషన్ల హటావో' పేరిగ జరుగుతున్న కుట్రలను సమిష్టిగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓబీసీ నేతలు రాజేష్ యాదవ్, బాలకృష్ణ, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# మద్దిరాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

## సురక్ష కా తిరంగా' కార్యక్రమానికి విశేష స్పందన.

హైదరాబాద్ ఎ స్టేట్ మద్దిరాల( ప్రతినిధి)
మద్దిరాల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ప్రజలకు సైబర్ నేరాలపై ముమ్మర అవగాహన సదస్సు నిర్వహించారు. 'సురక్ష కా తిరంగా – టువర్డ్స్ ఎ సైబర్ ఇండిపెండెంట్ తెలంగాణ' నినాదంతో పోలీస్ శాఖ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి మద్దిరాల సబ్ ఇన్స్పెక్టర్ (హ×) మరియు పోలీస్ సిబ్బంది హాజరై, స్థానిక ప్రజలకు డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మద్దిరాల ఎస్ ఐ వీరన్న మాట్లాడుతూ, సాంకేతికత విస్తృతమవుతున్న నేటి రోజుల్లో సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలని వివరించారు. తక్కువ ధరలకే వస్తువులు, లాటరీలు, పార్సిల్స్ పేరిట వచ్చే నకిలీ ఫోన్ కాల్స్ మరియు సందేశాలను




నమ్మి డబ్బులు పంపవద్దు. బ్యాంకు అధికారులు లేదా కస్టమర్ కేర్ ప్రతినిధులమని చెప్పి ఫోన్ చేసే ఎవరికీ కూడా మీ ఓటీపీ లేదా పిన్ నంబర్లు షేర్ చేయకూడదు. మొబైల్ ఫోన్లలో తెలియని యాప్‌లను ఇన్‌స్టాల్ చేయవద్దు. వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురై డబ్బులు నష్టపోతే, ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.
సైబర్ స్వతంత్ర తెలంగాణ సాధన కోసం ప్రజలందరూ డిజిటల్ భద్రతా నియమాలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల పోలీస్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవజాత శిశువులకు.. తల్లిపాలే అమృతం..!







హైదరాబాద్ ఎస్టేట్ ఆగష్టు 06
నవజాత శిశువులకు.. తల్లిపాలే అమృత తుల్యమైనవి ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా రామకృష్ణపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని 18 మంది గర్భిణీలు, బాలింతలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ప్రెసిడెంట్ లయన్ నులుగొండ సత్యం అధ్యక్ష తన జరిగింది. ూచీవీ సూపర్వైజర్ సురేఖ తల్లిపాల విశిష్టతపై వివరిస్తూ డబ్బా పాలు వద్దు.. తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారమని అన్నారు. పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలు ఇవ్వడం అత్యంత అవసరమని తెలిపారు. మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం తల్లిపాలతో పాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంపొందించి అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులులయన్ కంబగోని సుదర్శన్ గౌడ్, వేముల వెంకటేషం, మంద వేణుగోపాల్, దేవేందర్ రెడ్డి, రాజేష్ ఖన్నా, సెక్రటరీ సత్యనారాయణ, ట్రెజరర్ పిల్లి సతీష్, ANM సూపర్వైజర్ సురేఖ, పలువురు ూచీవీ సిస్టర్స్, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

న్యూఢిల్లీ -పార్లమెంట్
హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ
తేది:06-08-2026



ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, రీఫిల్ సబ్సిడీ, గ్యాస్ వినియోగ పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యవరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పేద కుటుంబాలకు అందుతున్న ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, రీఫిల్ సబ్సిడీ, గ్యాస్ వినియోగ పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. గత మూడేళ్లలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఎన్ని ఉజ్వల కనెక్షన్లు ఇచ్చారు? పేద కుటుంబాలు గ్యాస్ సిలిండర్లను నిరంతరం వినియోగించేలా రీఫిల్ ధరలను అందుబాటులో ఉంచేందుకు కేంద్రం తీసుకున్న చర్యలు ఏమిటి? అనే అంశాలపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ కోరారు. ఈమేరకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ వరంగల్ పార్లమెంట్ పరిధిలో 2026 జూలై 1 నాటికి 1.22 లక్షల ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు వెల్లడించారు. 2023-24లో 2,928, 2024-25లో 84, 2025-26లో 2,835 కనెక్షన్లు మంజూరు చేసినట్లు కేంద్రం తెలిపింది. జిల్లాల వారీగా జనగామలో 1,825, హనుమకొండలో 1,359, వరంగల్‌లో 760, జయశంకర్ భూపాలపల్లిలో 1,903 కనెక్షన్లు గత మూడేళ్లలో విడుదలైనట్లు వివరించింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, పేద మహిళల జీవన నాణ్యతను మెరుగుపర్చేందుకు ఉజ్వల పథకం ఎంత కీలకమైనా, కనెక్షన్ ఇచ్చినంత మాత్రాన లక్ష్యం నెరవేరినట్లు కాదని అన్నారు. ప్రతి పేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్‌ను క్రమం తప్పకుండా రీఫిల్ చేసుకునే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఇంకా అర్హులైన కుటుంబాలు మిగలకుండా ఉజ్వల కనెక్షన్లు ఇవ్వాలని, రీఫిల్ సబ్సిడీని కొనసాగించడంతో పాటు అవసరమైతే మరింత పెంచాలని కేంద్రాన్ని కోరారు.

# కరాటే జాతీయ పోటీలలో తెలంగాణ విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు



హైదరాబాద్, ఆగస్టు 06: ఈ నెల 2వ తేదీన బెంగళూరులో జరిగిన 15వ షోటోఖాన్ జాతీయ కరాటే పోటీలలో తెలంగాణ రాష్ట్రం జివిఆర్ కరాటే అకాడమీ నుండి 24 మంది విద్యార్థులు కటా, కుమితి విభాగాల్లో పోటీలో పాల్గొన్నారు. వారిలో బాలికలు మరియు బాలురు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. కటా విభాగంలో 15 బంగారు పతకాలు, 9 రజత పతకాలు, కుమితి విభాగంలో 23 బంగారు పతకాలు, 1 రజత పతకాలు సాధించారు. మొత్తం 38 బంగారు పతకాలు, 10 రజత పతకాలతో ఓవరాల్ చాంపియన్షిప్ కప్‌ను కైవసం చేసుకొని రాష్ట్రానికి గౌరవం తీసుకొచ్చారు.
ఈ సందర్భంగా హైకోర్టు సీనియర్ న్యాయవాది ఎస్ అశోక్ కుమార్
జివిఆర్ కరాటే అకాడమీలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు పతకాలు మరియు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు ఆత్మరక్షణ నైపుణ్యం తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, మహిళలు మరియు బాలికలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ఈ విధమైన శిక్షణలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం వారిలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. జివిఆర్ కరాటే అకాడమీ ద్వారా ఎన్నో ప్రతిభావంతులైన విద్యార్థులు దేశానికే గర్వకారణంగా మారుతున్నారని, ఈ అవకాశాన్ని అందిస్తున్న అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్. గోపాల్ రెడ్డి గారి కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి, అకాడమీ బ్లాక్ బెల్ట్స్ , కరీం, అమృత రెడ్డి, గణ సంతోషిని రెడ్డి, సుధాకర్, వెంకట్ రెడ్డి మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
7 శుక్రవారం ఆగస్టు 2026

# తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ ఆశయాలే ప్రజాసేవకు మార్గదర్శకం




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 6:- రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతిని పురస్కరించుకుని ఆదిభట్ల సర్కిల్15 కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. రాగన్నగూడలోని కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆచార్య జయశంకర్ చిత్రపటానికి అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి మేధోబలాన్ని అందించి, అన్ని వర్గాల ప్రజలను ఒకే తాటిపైకి తీసుకువచ్చి రాష్ట్ర సాధనకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని అధికారులు కొనియాడారు. ఆయన చూపిన సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ దృక్పథం, నిబద్ధత ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించడం ద్వారానే ఆయన ఆశయాలను సాకారం చేయగలమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి. సత్యనారాయణ రెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎస్. శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వర్ణకుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యోగేందర్, ఏఎంహెచ్ఓ శారద, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ షేక్ మల్లికాతో పాటు వివిధ విభాగాల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అధికారులు జయశంకర్ సేవలను గుర్తు చేసుకుంటూ, తెలంగాణ అభివృద్ధి కోసం ఆయన కలలుగన్న సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సేవల్లో నిబద్ధత, నిజాయితీ, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేయడం ద్వారా ఆ మహనీయుడికి నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని వారు పేర్కొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు




హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)

మండల కేంద్రంలోని పోలుమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని మూడవ నెంబర్ అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ శ్రీ దేవి హాజరై మాట్లాడుతూ తల్లి ముర్రుపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవి అని పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడం బిడ్డ ఆరోగ్యానికి మంచిదని వారన్నారు అంగన్వాడి సెంటర్లో ఇచ్చే ప్రతిదీ బాలింతలకు గర్భిణీలకు అందేలా చర్యలు తీసుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనురాధ, అంగన్వాడీ టీచర్లు సరస్వతి, మహిబూబా, విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సురేష్, మరియు బాలింతలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## భర్త అదృశ్యం.. మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో భార్య ఫిర్యాదు



హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 6 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం, ఆగస్టు 06: భర్త కనిపించడం లేదంటూ ఓ మహిళ మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. మైత్రి కుటీర్‌కు చెందిన శ్రీమతి జాస్మిన్ అహ్మద్ (32) తన భర్త సయ్యద్ అలీ రిజ్వాన్ (40) గత నెల 10వ తేదీ నుంచి కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. మే 5న అనారోగ్యంతో ఉన్న తన తండ్రిని పరామర్శించేందుకు కోల్‌కతాకు వెళ్లిన సమయంలో, భర్త మైత్రి కుటీర్‌లోని అద్దె ఇంటిని ఖాళీ చేసి మహేశ్వరం సమీపంలోని మరో అద్దె ఇంటికి మారినట్లు తెలిసిందని పేర్కొన్నారు. అయితే కొత్త ఇంటి పూర్తి చిరునామాను తనకు తెలియజేయలేదని తెలిపారు. జూలై 9న హైదరాబాద్‌కు వస్తున్న విషయమై భర్తతో చివరిసారిగా ఫోన్‌లో మాట్లాడినట్లు, ఆ తర్వాత జూలై 10 నుంచి ఆయన మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదని, ప్రస్తుతం ముగ్గురు పిల్లలతో కలిసి నగరంలోని ఓ హోటల్‌లో ఉంటున్నట్లు తెలిపారు. భర్తను గుర్తించి అప్పగించాలని పోలీసులను కోరారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన మహేశ్వరం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన వ్యక్తి ఎత్తు 5 అడుగుల 7 అంగుళాలు, తెలుపు వర్ణం కలిగి ఉండగా హిందీ, ఇంగ్లీష్ భాషలు మాట్లాడగలడని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ జాతిపిత ఆశయాల సాధనే నిజమైన నివాళి

### గంగదేవిపల్లిలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

### సర్పంచ్ కూసం స్వరూప్-రమేష్



గీసుగొండ, ఆగష్టు 6 హైదరాబాద్ ఎస్టేట్: వరంగల్ జిల్లా గీసుగొండ మండలం జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిలో తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితమైన మహనీయుడు ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కూసం స్వరూప్-రమేష్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంత బలాన్ని అందించిన మహనీయుల్లో ఆచార్య జయశంకర్ అగ్రగణ్యులని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వయం పాలన, సామాజిక న్యాయం కోసం ఆయన జీవితాంతం చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. భావితరాలకు జయశంకర్ ఆశయాలు మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడుస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఆచార్య జయశంకర్ సేవలను స్మరించుకుని ఆయన ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపసర్పంచ్ మేడిద ప్రశాంత్, వార్డు సభ్యుడు పెండ్లి కొమురెల్లి, వాటర్ కమిటీ అధ్యక్షుడు గోనె నాగరాజ్, గ్రామ పెద్దలు కూసం లింగయ్య, సల్ల మల్లయ్య, కొనుకటి కుమారస్వామి తదితరులు పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# చెప్పల్ బజార్ బోనాల వేడుకల పోస్టర్ ఆవిష్కరణ: లడ్డూ యాదవ్



హైదరాబాద్, ఆగస్టు 06: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల వేడుకల నిర్వహణలో కాచిగూడ, చెప్పల్ బజార్ ప్రాంతం ప్రత్యేకతను సంతరించుకుంది. ఇక్కడ ఎలాంటి ఆలయం లేకపోయినా ప్రతి ఏడాది సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయం నుంచి అమ్మవారి విగ్రహాన్ని తెచ్చి అంగరంగ వైభవంగా, కళ్లు చెదిరేలా ఇక్కడ బోనాల వేడుకలు జరుపుతున్నారు. గత 60 సంవత్సరాలుగా యంగ్ మెన్ అసోసియేషన్ ఈ వేడుకలను నిర్వహిస్తోంది. ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించనున్న బోనాల వేడుకల పోస్టర్ ను గురువారం నిర్వాహకులు లడ్డూ యాదవ్, సి. వినోద్ యాదవ్, శ్రవణ్ యాదవ్, రవీందర్ ఆనందాస్, బాలు, వినోద్ యాదవ్ లు చెప్పల్ బజార్ లో ఆవిష్కరించారు. 9వ తేదీన ఆదివారం రాత్రి 7 గంటలకు బుజిలి మహాంకాళి ఫలహారం బండి ఊరేగింపు, 10వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు అత్యంత వేడుకగా శ్రీ అమ్మవారి రథోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. పోతురాజుల, ప్రముఖ జానపద కళాకారుల ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా కేంద్ర మంత్రులు జి. కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, అధికారులు పాల్గొంటారని పాల్గొంటారని వారు తెలిపారు. ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను విజయంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ..

## న్యాయ విద్యార్థులకు డీసీపీ చి. శిరీష అవగాహన





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 6:- నందిగామ: ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సింబయోసిస్ విశ్వవిద్యాలయంలో న్యాయ విద్యార్థులకు సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ జోన్ డీసీపీ శ్రీమతి చి. శిరీష ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీలు నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, ఫిషింగ్, గుర్తింపు వివరాల దుర్వినియోగం, సైబర్ వేధింపులు, సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే మోసాల గురించి విద్యార్థులకు వివరించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, ఓటీపీ వంటి గోప్య సమాచారాన్ని ఎవరికీ తెలియజేయవద్దని, అనుమానాస్పద సందేశాలు లేదా లింకులను తెరవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు పోర్టల్ ద్వారా లేదా 1930 సైబర్ సహాయ కేంద్రానికి ఫిర్యాదు చేస్తే త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. న్యాయ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉన్నందున సమాజంలో సైబర్ భద్రతపై ప్రజలకు చైతన్యం కల్పించే బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ, సీఐ కె. సీతారాం, నందిగామ ఎస్‌హెచ్‌ఓ బి. వీరబాబు, కేశంపేట ఎస్‌హెచ్‌ఓ బి. నరహరి, కొత్తూర్ ఎస్‌హెచ్‌ఓ నాగార్జున రెడ్డి, ఎస్ఐ ఎల్. రవీందర్ నాయక్‌తో పాటు షాద్‌నగర్ జోన్ పోలీసు అధికారులు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 500 మంది న్యాయ విద్యార్థులు హాజరై సైబర్ భద్రతకు సంబంధించిన పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# ప్రతి మహిళ అక్షరాస్యురాలే లక్ష్యం..

## ఉల్లాస్‌టాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 6:- జిల్లాలో అక్షరాస్యతను మరింత పెంచి ప్రతి మహిళకు విద్యా అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఉల్లాస్‌టాస్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి ఐఏఎస్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె కార్యక్రమం అమలుపై పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆగస్టు 7న ఉదయం 10:30 గంటల నుంచి 12:30 గంటల వరకు ప్రతి మండల వనరుల కేంద్రంలో ఉల్లాస్‌టాస్ అవగాహన సదస్సులు నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాల నుంచి ప్రతి సంఘానికి ఒక మహిళను ఉల్లాస్ తరగతులకు సమీకరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని ఉల్లాస్ అక్షరాస్యత అభ్యసన కేంద్రాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, అంగన్వాడీ ఉపాధ్యాయులు తమ పరిధిలోని మహిళలను తరగతులకు హాజరయ్యేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. అలాగే గ్రామీణ, పట్టణ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పాఠశాల అనంతరం ప్రతిరోజూ సాయంత్రం ఉల్లాస్ తరగతులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ చదువు పూర్తి చేయని రిసోర్స్ పర్సన్లు తప్పనిసరిగా టాస్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. మండల మహిళా సమాఖ్యల వద్ద అందుబాటులో ఉన్న ఉల్లాస్ పుస్తకాలు, బోధన-అభ్యసన సామగ్రిని క్షేత్రస్థాయికి చేరవేసి ప్రతి నిరక్షరాస్య మహిళ చేతిలో ఉల్లాస్ పుస్తకం ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డా. కిరణ్మయి మాట్లాడుతూ, "ప్రతి మహిళ చదువుకోవాలి. ఆమె ఎవరిపైనా ఆధారపడకుండా ప్రభుత్వ పథకాలపై అవగాహనతో స్వయం సాధికారత సాధించాలి. చదువుకునే హక్కు ప్రతి మహిళకు ఉంది" అని పేర్కొన్నారు.

# డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో తిరిగి ప్రారంభమైన సాక్షుల విచారణ



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధిరాజమహేంద్రవరం, ఆగస్టు 6, 2026: డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసు విచారణలో భాగంగా రాజమహేంద్రవరం జిల్లా కోర్టులో సాక్షుల విచారణ ఈరోజు (06-08-2026) నుంచి తిరిగి ప్రారంభమైంది. ఈ కేసును గతంలో విచారిస్తున్న జిల్లా న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత గారు హైకోర్టుకు బదిలీ కావడంతో సాక్షుల విచారణ తాత్కాలికంగా నిలిచిపోయింది. అనంతరం రాజమహేంద్రవరం జిల్లా కోర్టుకు నూతన జిల్లా న్యాయమూర్తి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, కేసు విచారణను మళ్లీ ప్రారంభించారు.

ఈరోజు నుంచి సాక్షుల విచారణ పునఃప్రారంభం కావడం కేసు విచారణలో కీలక పరిణామంగా భావిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు సాక్షుల వాంగ్మూలాలు నమోదు కాగా, మిగిలిన సాక్షులను కూడా కోర్టు ముందు విచారించే ప్రక్రియ కొనసాగనుంది. విచారణ పారదర్శకంగా, చట్టబద్ధంగా, వేగవంతంగా పూర్తిచేసి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, న్యాయవర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీడియా రిపోర్టర్లను అన్ని విధాలు గా ఆదుకోవాలి

## లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దశరథ నాయక్



హైదరాబాదు స్టేట్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్

ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా మరియు సోషల్ మీడియా రిపోర్టర్లకు!అను నిత్యం మీడియా సంస్థలలో పని చేస్తూ ప్రజలు, దేశానికి, దేవాలయాలు, రాజకీయ నాయకులు, సమాజానికి ఎంతగానో సేవలు అందిస్తున్న రిపోర్టర్లు, విలేకరులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వం తరఫున ప్రతి నెల 10,000 పదివేల రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు కాపాడాలన్నా, ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియాలన్నా, నేరాలు, ఘోరాలు, అవినీతి, అక్రమాలు ప్రజలకు తెలియాలన్నా, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి మీడియా సంస్థలు, విలేకరులు, రిపోర్టర్లే. దేశానికి ఎంతగానో సేవలు చేస్తున్న రిపోర్టర్లను, విలేకరులను ప్రతి నెల ప్రభుత్వం తరఫున నెలకు పదివేలు గౌరవ వేతనం ఇచ్చి వారిని ఆదుకోవాలి. ప్రోత్సహించాలని మా పార్టీ తరఫున, ప్రజల తరఫున, మీడియా మిత్రుల తరఫున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం.

ఇట్లు

(ఎస్. దస్రత్ నాయక్)

స్టేట్ ప్రెసిడెంట్ లేబర్ పార్టీ ఆఫ్ ఇండియా, తెలంగాణ.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# చేనేత పరిశ్రమలను ఆదరిద్దాం

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు చేనేత ఒక అపూర్వమైన గుర్తింపు. నూలుపోగులో నైపుణ్యం, కళాత్మకత, కష్టజీవుల శ్రమ కలిసిన అద్భుత సృష్టే చేనేత వస్త్రం. ప్రతి నూలు పోగులో ఒక కుటుంబం ఆశ, ఒక కళాకారుడి ప్రతిభ, ఒక దేశపు సంస్కృతి ప్రతిబింబిస్తాయి. ఈ గొప్ప వారసత్వాన్ని గౌరవించేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం నిర్వహిస్తున్నారు.

1905లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం భారతీయులను స్వదేశీ వస్తువుల వినియోగం వైపు మళ్లించింది. ఆ ఉద్యమ స్ఫూర్తికి గుర్తుగా భారత ప్రభుత్వం 2015 నుంచి ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తోంది. ఇది కేవలం ఒక వేడుక మాత్రమే కాదు; దేశ ఆర్థిక వ్యవస్థలో చేనేత రంగం పాత్రను గుర్తుచేసే సందర్భం కూడా.

వ్యవసాయం తర్వాత అత్యధిక ఉపాధి కల్పించే రంగాల్లో చేనేత ఒకటి. దేశవ్యాప్తంగా లక్షలాది మంది నేతన్నలు ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. తరతరాలుగా సంక్రమించిన నైపుణ్యంతో వారు తయారు చేసే వస్త్రాలు ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడుతున్నాయి. పోచంపల్లి, గద్వాల్, నారాయణపేట, ధర్మవరం, మంగళగిరి వంటి ప్రాంతాల చేనేత వస్త్రాలు దేశ విదేశాల్లో విశేష ఆదరణ పొందుతున్నాయి.



అయితే నేటి కాలంలో చేనేత రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. పవర్‌లూమ్ వస్త్రాల విస్తరణ, ముడి సరుకుల ధరల పెరుగుదల, మార్కెటింగ్ సమస్యలు, యువతలో వృత్తిపై ఆసక్తి తగ్గడం వంటి కారణాలు నేతన్నల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. చేనేతను కాపాడాలంటే ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత అవసరం.

పండుగలు, వివాహాలు, ప్రత్యేక సందర్భాల్లో చేనేత వస్త్రాలను వినియోగించడం ద్వారా మనం నేతన్న కుటుంబాలకు అండగా నిలవవచ్చు. ప్రతి చేనేత వస్త్రాన్ని కొనుగోలు చేయడం అంటే ఒక కళాకారుడి కష్టాన్ని గౌరవించడం, భారతీయ సంస్కృతిని పరిరక్షినేతన్న చేనేత అనేది కేవలం వస్త్రం కాదు; అది మన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయం,




ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రతి నూలు పోగులో ఒక కళాకారుడి చెమట, ఒక కుటుంబం ఆశ, ఒక జాతి గౌరవం అల్లుకుని ఉంటుంది. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతను ఆదరిద్దాం, నేతన్నల శ్రమను గౌరవిద్దాం, భారతీయ వారసత్వాన్ని భావితరాలకు అందిద్దాం. అదే వారికి అందించే నిజమైన నివాళి.

## మాడ్గుల మండల గ్రామ వార్డ్ సభ్యుల ఫోరం అధ్యక్షుడిగా యాచారపు అరవింద్ గౌడ్ నియామకం



హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 6 రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 6: మాడ్గుల మండలం గ్రామ వార్డ్ మెంబర్స్ ఫోరం ఆర్కపల్లి గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ యాచారపు అరవింద్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు వార్డ్ మెంబర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి సురేష్ . ఆధ్వర్యంలో నియమితులైనారు ఈ సందర్భంగా యాచారపు అరవింద్ గౌడ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఇంతటి కీలకమైన బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అదేక్షురాలు నాగబెల్లి జ్యోతి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి సురేష్ పోరం పెద్దలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

వార్డ్ మెంబర్లు అందరూ ఏకమైతే మన శక్తి, సామర్థ్యం, హక్కులు అవసరాలను ఏ ప్రభుత్వమైనా గుర్తించాల్సిందే,

అందరికీ న్యాయం చేయడమే నా లక్ష్యం:

“మండలంలోని వార్డ్ సభ్యులందరినీ ఏకతాటిపైకి తెస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాను. ప్రజాస్వామ్యంలో కీలకమైన వార్డ్ మెంబర్ల హక్కుల సాధన కోసం, వార్డుల అభివృద్ధి కోసం నా వంతు బాధ్యతగా ముందుంటాను. పదవులు ముఖ్యం కాదు... నమ్మి బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికీ, మండలంలోని వార్డ్ సభ్యులందరికీ పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా శ్రమిస్తాను అని యాచారపు అరవింద్ గౌడ్ ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

మాడుగుల మండలం గ్రామ వార్డు సభ్యుల ఫోరం ఉపాధ్యక్షులుగా హేమలత ఈదయ్య రతన్ నాయక్, సురేష్ నియమించారు. ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్,కార్యదర్శి భాస్కర్,సురేష్,సలహాదారుడు వెంకటేష్,తానయ్య గౌరవ అధ్యక్షులు నరేష్ గౌడ్ కుమలయ్య, వాళ్ళు నాయక్ ఈ సందర్భంగా నియమితులైనారు.

# సంగీతమే శ్వాసగా & సినీగాన ప్రపంచంలో తనదైన ముద్ర వేస్తున్న అత్తలూరి ప్రవస్తి ఆరాధ్య

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్ :

సంగీతంపై అచంచలమైన అభిరుచి, నిరంతర సాధన, విశిష్ట గాత్ర ప్రతిభతో సినీ సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న యువ గాయని అత్తలూరి ప్రవస్తి ఆరాధ్య నేటి తరం ప్రతిభావంతులైన గాయనుల్లో ఒకరిగా నిలిచారు. చిన్ననాటి నుంచే సంగీతాన్ని జీవిత లక్ష్యంగా ఎంచుకున్న ఆమె, ఎన్నో వేదికలపై తన ప్రతిభను చాటుతూ విజయపథంలో ముందుకు సాగుతున్నారు.హైదరాబాద్‌లో జన్మించిన ప్రవస్తికి సంగీతంపై ఆసక్తిని గుర్తించిన తల్లిదండ్రులు చిన్న వయస్సు నుంచే పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందించారు. కేవలం ఐదేళ్ల వయస్సులోనే జీ తెలుగు సరిగమప లిటిల్ చాంప్స్ విజేతగా నిలిచి సంగీత ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. అదే విజయంతో ఆమె సంగీత ప్రయాణానికి బలమైన పునాది పడింది.విద్యాభ్యాసాన్ని హైదరాబాద్‌లోని గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్లో కొనసాగిస్తూ, సంగీత సాధనను సమాంతరంగా కొనసాగించారు. అనంతరం ఈటీవీ ‘పాడుతా తీయగా‘ వంటి ప్రతిష్టాత్మక సంగీత వేదికలపై తన గాత్ర మాధుర్యాన్ని ప్రదర్శించి ప్రముఖ సంగీత విద్వాంసుల ప్రశంసలు అందుకున్నారు.తెలుగుతో పాటు తమిళ సంగీత రంగంలోనూ ప్రవస్తి తన ప్రతిభను చాటుకున్నారు. ఎయిర్టెల్ సూపర్ సింగర్ జూనియర్ (తమిళం) పోటీలో ఫైనలిస్ట్‌గా నిలిచి విశేష గుర్తింపు పొందారు. అదే సంవత్సరంలో ఆమెకు రేడియో మిర్చి మ్యూజిక్ అవార్డు లభించడం ఆమె సంగీత ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచింది.వేదికలపై ఆమె అందించిన ప్రదర్శనలు పలువురు సంగీత, సినీ ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాయి. “ఝుమ్మంది నాదం“ చిత్రంలోని పాటను ఆలపించిన సందర్భంగా ప్రముఖ దర్శకుడు కె విశ్వనాథ్ ఆమె గాత్ర ప్రతిభను అభినందించడం విశేషం. అలాగే “మిమ్మల్ని చూసింది మొదలు“ పాటను ఆలపించిన అనంతరం ప్రముఖ గాయని జానకి ఆమెను ప్రత్యేకంగా ప్రశంసించడం యువ గాయనికి మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చింది.

టెలివిజన్ సంగీత కార్యక్రమాల ద్వారా ప్రేక్షకాదరణ పొందిన ప్రవస్తి, అనంతరం సినీ సంగీత రంగంలోకి అడుగుపెట్టి పలు చిత్రాలకు నేపథ్య గాయనిగా తన స్వరాన్ని అందించారు. తాజాగా ‘చీఅతీఝఎ‘ చిత్రంలో ఆలపించిన పాటకు కూడా మంచి స్పందన లభించింది.ఇటీవల నిర్వహించిన ప్రముఖ సంగీత పోటీలో సూపర్ సింగర్ విజేతగా నిలిచి మరోసారి తన గాత్ర ప్రతిభను నిరూపించుకున్నారు. కుటుంబ పరంగా, ఆర్థిక పరంగా ఎన్నో ఒడిదొడుకులు ఎదురైనా, ఆ పరిస్థితులను అధిగమించి సాధనను కొనసాగించడం ఆమె సంకల్పానికి నిదర్శనం.ప్రతిభ, పట్టుదల, కృషి ఉంటే ఎలాంటి పరిస్థితులనైనా



అధిగమించి విజయాన్ని అందుకోవచ్చని అత్తలూరి ప్రవస్తి ఆరాధ్య తన సంగీత ప్రయాణంతో నిరూపిస్తున్నారు. సినీ సంగీత రంగంలో మరిన్ని శిఖరాలను అధిరోహిస్తూ తెలుగు గాన ప్రపంచానికి మరింత పేరు తీసుకురావాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.



చిన్నప్పుడు జానకమ్మ గారితో ప్రవస్తి



కె విశ్వనాథ్ గారితో ప్రశంసలు

## గాంధారి ఖిల్లా లో గంగవ్వ అదృశ్యం





హైదరాబాద్ ఎస్టేట్ ఆగష్టు 06

మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లి మున్సిపాలిటీ గాంధారి ఖిల్లా మొక్కులకు వచ్చిన పెద్దవ్వ తల్లి గంగవ్వ మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో తన కుటుంబ సభ్యుల నుండి తప్పిపోయారు. సమాచారం అందుకున్న రామకృష్ణాపూర్ పోలీసులు, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈరోజు రాత్రి సుమారు 8:00 గంటల సమయంలో ఎస్సీసీ క్వారీ సఫారీ రూట్ పరిసరాల్లో అటవీ శాఖ కెమెరాలను పరిశీలించగా, గంగవ్వ అడవి మధ్యలో గుర్తించడం జరిగింది. వెంటనే పోలీసులు, అటవీ శాఖ సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకుని గంగవ్వను సురక్షితంగా గుర్తించి, ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ గాలింపు కార్యక్రమంలో విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై జై శ్రీధర్ తన సిబ్బందితో అటవీ శాఖ అధికారులు మరియు సిబ్బంది సమన్వయంతో వృద్ధురాలిని సురక్షితంగా గుర్తించడం జరిగింది.

## మొండి గౌరెల్లి 127 సర్వే నెంబర్ రీ సర్వే

హైదరాబాద్ ఎస్టేట్ యాచారం ప్రతినిధి రామాచారి ఆగస్టు 6ం

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మొండి గౌరెల్లి రెవిన్యూ పరిధిలో గల 127 సర్వే నెంబర్ కలెక్టర్ ఆదేశానుసారంయాచారం తహసిల్దార్ అయ్యప్ప గ్రామ సర్పంచ్ కొలన్ రమాదేవి మల్లారెడ్డి వార్డు సభ్యులు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రీ సర్వే చేయడం జరిగింది









